Regd. No H 15.

విడిప్రతి 0–30 పై.

శుక్రవారం 2–10–70

షా ఫీ స్టోర్సు
ఫోను: 746.
నెల్లూరు.
బ్రాంచి: పార్కురోడ్డు - గూడూరు
మా ఖాతాదారులు గమనించి బృందావనములో యున్న అంగడియున్ను, ట్రంకురోడ్డులోయున్న అంగడి వద్దకు వచ్చి మమ్ములను గమనించి మాకు తగు ప్రోత్సాహమునిస్తారని మేము మిమ్ములను కోరుతున్నాము.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 39

3–10–70 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్లో

GOLIATH
AGAINST
THE GAINTS
(గోలియత్ ఎగెనెస్ట్ ది జెయింట్స్)

కని, విని ఎరుగని సాహసకృత్యములతో నిండిన కలర్ చిత్రము.



# యు. పి. మానభంగం!

## నియంతలపాలన ఇంతకంటే ఘోరమా?

ఉత్తర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం చెర పట్టబడిందన్నది శ్రీమతి తారకేశ్వరి సిన్హా; కాని ప్రజాస్వామ్యమే కాదు, సామాన్య నీతి న్యాయంకూడా మానభంగానికి గురి యయ్యాయి అక్కడ! అంతేకాదు; మంచి వెదులు, సాంప్రదాయాలు సాదృశ్యాలు, రాజ్యాంగ సూత్రాలు గ్రీత్రాలు అన్నీ విస్మరింపబడి, ఒకవ్యక్తి మాట చెలామణి చేసు కోవడమనేది చూడినప్పుడు, నియంతృత్వం ఇంతకంటే భిన్నంగావుంటుందా, ఇంతకంటే ఘోరంగా వుంటుందా అని పిస్తుంది. ఉత్తరప్రదేశ్‌ది ఒక విదార విషాదగాథ!

ముఖ్యమంత్రి చరణ్‌సింగుకు తమ బలాన్ని వుపసంహరించ నిర్ణయించు కున్నది అధికార కాంగ్రెస్; అది తెలుసు కున్న చరణసింగ్ తన మంత్రివర్గంలోని అధికార కాంగ్రెస్ ప్రతినిధులను రాజీనామా చేయమన్నాడు; మళ్ళీ వాళ్ళను బర్తరఫ్ చేయవలసిందిగా గవర్నరును కోరాడు. చరణసింగ్‌కు తమ బలాన్ని అధికార కాంగ్రెస్ వుపసంహరించడం; ప్రతిపక్షకాంగ్రెస్, జనసంఘం, స్వతంత్ర పార్టీలు తమ బలాన్నివ్వడం ఒకేసారి జరిగిపోయాయి. ముఖ్యమంత్రి కోరినట్లు గవర్నరు అధికారకాంగ్రెస్ మంత్రులను బర్తరఫ్ చేయలేదు సరికదా, ముఖ్య మంత్రినే రాజీనామా యివ్వమని ఆదేశించాడు. భారత ప్రభుత్వ న్యాయ సలహాదారు సలహామీదనే తాసివిధంగా కోరు తున్నట్లు గవర్నరు తెలియజేశాడు. తనను రాజీనామా యివ్వమనడానికి గవర్నరుకు అధికారం లేదంటూ, శ్రీ చరణ్‌సింగ్, రాష్ట్ర ప్రభుత్వ న్యాయ సలహాదారు అభిప్రాయాన్ని వుదహరించాడు. ఈ గుంజాటలో, రాష్ట్రపతి పరిపాలన విధించవలసిందిగా గవర్నరు వ్రాశాడట. కేంద్ర మంత్రివర్గం ఆ సలహాను ఆమోదించిందట. రాజభరణాల కాగితాలు ఎత్తుకొని పోయినట్లు, రాష్ట్రపతి పరిపాలన పత్రాలమీద గిరిగారి సంతకం కోసం ప్రత్యేకదూత రష్యాకు ఎగిరిపోయాడు!



పత్రిక పాఠకుల చేతికొచ్చేలోగా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రపతి పరిపాలన్రకింద వుండ బోతుంది! సంతకం పెట్టవద్దని, ధర్మాన్ని సంరక్షించమనే ఆర్తనాదాలు చేస్తున్నారు కాని అవన్నీ శుష్కదండగ. గవర్నరు ఎంత స్వతంత్రుడో, రాష్ట్రపతి అంతే స్వతంత్రుడు!

—కొరవ 5 వ పేజీలో

### నాజర్ అస్తమయం!

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాజర్ 28 తేది గుండె పోటుతో హఠాత్తుగా మరణించాడు.

నిరంకుశ రాజరికం నుండి ఈజిప్టుకు విముక్తి కల్గించిన విప్లవ నాయకుడు నాజర్. సూయజ్ కాల్వను జాతీయం చేసిన సాహసో పేతుడైన పాలకుడు శ్రీ నాజర్. అరబ్ దేశాలను సమైక్యపరచిన రాజనీతిజ్ఞుడు శ్రీ నాజర్. ఇజ్రా యిల్‌తో సామరస్యానికి సంసిద్ధుడైన మహావివేకి శ్రీ నాజర్. భారత దేశానికి ఆప్తుడు, స్వర్గీయ నెహ్రూకు సన్నిహిత మిత్రుడు.

# మన రాష్ట్రవ్యవసాయ విధానంలో మార్పురావాలి!

(మా హైదరాబాదు విలేఖరి)

మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు బియ్యం రవాణాలపై గల నిర్బంధాలను తొలగిస్తారని ఆశించినవారికి తీరని ఆశాభంగం కలిగివుంటుంది.

క్రితంవారం ఢిల్లీలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో గోధుమల రవాణాపై వున్న ఆంక్షలను తొలగించినట్లే బియ్యం విషయంలోకూడా తొలగిస్తారని ఆశించారు. కాని వ్యవసాయ ధరల కమిషన్ ఇలాంటిచర్యను వ్యతిరేకించింది. వరి పంట ఒకటి రెండు సంవత్సరాలనుంచి సంతృప్తికరంగా వున్నప్పటికీ రవాణా ఆంక్షలను తొలగించడం, లేక ధాన్య సేకరణా ధరలను హెచ్చించడం ప్రమాద కరమని ఈ కమిషన్ వాదించింది.

కేంద్ర ఆహార మంత్రాంగము, ఈ కమిషన్ సిఫార్సుల నంగీకరించింది. ముఖ్య మంత్రులుకూడా అంగీకరించారు. కొంతకాలందాక దక్షిణ రాష్ట్రాలన్నీ ఒక ఆహారమండలంగా ఏర్పాటుచేశారు. ఈ మండలంలోని తమిళనాడు, మైసూరు, కేరళ రాష్ట్రాలు కొరత రాష్ట్రాలుగాను, ఒక్క ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రంగాను వుండి, కొరత ప్రాంతాల అవసరాలను తీర్చుతూ వుండేది. కాని ఈ మండలం విస్తృతం కావడంవల్లను, అధిక ధరలు ఆశించి వర్తకులు మిల్లర్లు తరుగుప్రాంతాలకు విపరీతంగా ఎగుమతులు చేస్తూ వుండడం మూలంగాను మన రాష్ట్రంలోనే బియ్యం ధరలు పెరిగిపోవడం జరుగుతూ వచ్చింది.

అందుకే రాష్ట్రప్రభుత్వం కోరికపై ఆంధ్రప్రదేశ్‌ను ఒక మండలంగా ఏర్పాటు చేస్తూ కేంద్రం వుత్తర్వుల నిచ్చింది. కేంద్రం నిర్ణయించిన లక్ష్యంమేరకు ధాన్యం లేక బియ్యం స్వయంగానో లేక ఫుడ్ కార్పొరేషన్ ద్వారానో సేకరణచేసి, ఆ తరుగు రాష్ట్రాలకు సరఫరా చేయడం జరుగు తున్నది. ఇందువల్ల మన రాష్ట్రంలోని ఆహార ధరలను అదుపులో పెట్టడం సుసాధ్యమవుతూ వచ్చింది.

ఈ సంవత్సరం పరిస్థితి మారింది. దక్షిణాదిలో తమిళరాష్ట్రం, మైసూరు - రెండూకూడా వరిపంటవిషయంలో స్వయం సమృద్ధిని సాధించుకున్నాయి. ఆ రాష్ట్రాలకు ఆంధ్రనుంచి బియ్యం సరఫరా కానవసరంలేదు. ఒక కేరళకుమాత్రమే మన బియ్యం కావలసివుంటుంది. రెండు మూడు సంవత్సరాలనుంచి మన రాష్ట్రంలో తుపాను, అనావృష్టిలాంటి దుస్థితి అపదలు కలుగుతున్నా, మన వరిపంట, మన అవసరాలకుమించి వుత్పత్తి జరుగుతూవుంది. ఇతర రాష్ట్రావసరాలనుకూడా తీర్చు తున్నాము.

ఎలాంటి అవాంతరాలులేక సాగుబడి సక్రమంగా జరిగితే, మిగులుధాన్యం అమ్మకం నిలవ అన్నీ సమస్యలై కూర్చుంటాయి. పైగా ధరలుకూడా పడిపోయి, అది రాహారోత్పత్తి కార్యక్రమం కుంటుబడే ప్రమాదం వుంటుంది. అందుకే బియ్యం రవాణాలపై నిర్బంధాలను తొలగించాలని మిల్లర్లు రైతాంగంకూడా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంకూడా ఇందుకు వ్యతిరే

—కొరవ 5 వ పేజీలో

మీ అభిమాన
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము
ట్రంకురోడ్డు (ఫోను: 990) నెల్లూరు.
మీ అభిరుచులకు, క్రొత్త డిజైన్లకు
ఎల్లప్పుడు ఆహ్వానితులు
నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతిపొందిన ఏకైకషాపు.
మీ సహృదయ సహకారములతో
అనుమతిపొందిన
మీ అభిమాన
తొండెపు బ్రదర్సు.

Vijey
విజె ఎంటర్‌ప్రైజస్
(వేలుమొదలియార్ షెడ్)
ట్రంకురోడ్డు (ఫోను: 1058) నెల్లూరు.
మావద్ద అన్ని సైజుల స్టీలుబీరువాలు, కప్‌బోర్డులు దొరకును. ఎంతో అనుభవముగల పనివారిచేత తయారుచేయబడుచున్నవి. టెక్నో కెమికల్స్‌వారి, రస్టు రిమూవరు (జెల్లి)తో రేకులు "డిగ్రీస్" చేయబడి, రంగులలో ప్రసిద్ధివహించిన "గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్సు లిమిటెడ్—బొంబే" కంపెనీవారి రంగులు వాడబడుచున్నవి. ఆర్డర్ల మీద కోరినసైజులో బీరువాలు, ఇనుపపెట్టెలు, క్యాష్ బాక్సులు, రాకులు చేసి సకాలములో అందజేయబడును.
ప్రతి గృహిణీ తమ యింట వుంచుకోతగిన "విజె" బ్రాండు బీరువా ఒక్కటే.
Vijey Enterprises
NELLORE.



వి. సి. వర్ధంతి సభలో 'గాంధీజీ' ప్రసంగం చేస్తున్న కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య. వేదికమీద ఆసీనులైనవారు ఎడమనుండి- డి. వి. చెర్కూరి గోపాలకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పి. నరసారెడ్డి, రాష్ట్రవేనేత మంత్రి అనగాని భగవంతరావు.

వారం...వారం...

# కేరళ ముస్లింలీగ్ సెకులర్ స్వభావం ప్రజలకు తెలియడం అవసరం

పాలలో చక్కెర కలిసిందా? లేక చక్కెర (పంచదార) లో పాలు కలిసినవా? ఈ తర్కంబిని ఒక తీర్పరిచెప్పాను: 'పాలుజాస్తి, చక్కెర కొంచెంగనక, పాలలోనే చక్కెర కలిసింది.' పొత్తులో అంతటి తియ్యదనం వున్నది. అందులోనూ దాయాదిని సంహరించడానికి పూనుకున్న పొత్తులో తీపి మరీ జాస్తి!

ఇండికేట్-సిండికేట్ ప్రణయ కలహానికి అంతకంటె అర్థమేమున్నది? అర్థాలు, తాత్పర్యాలు ఎట్లైనప్పటికీ, ఉభయులకు సమాన కారణాలవలన ఈ పొత్తు కలిసి వచ్చింది. ఇక అది సాగిపోతుంది.

> 'దేశదిమ్మరి'

ఈ పొత్తు సారాంశమేమిటి? కమ్యూనిజంలో మన కిష్టమైనరకం, కమ్యూనలిజంలో మనకు పనికివచ్చే బాపతు అస్పృశ్యం కావు. ఇష్టంవున్నా, లేకున్నా రాజకీయ నేతలు ఈ రెంటినీ ఆదరించి, రెండు పెద్దసాధనాలై పోగలరు.

* * *

కేరళ ముస్లింలీగ్ సెక్యులర్ అనగా మతమునకు అంటివుండనిసంస్థగా ప్రధాన మంత్రి సర్టిఫికేటును పొందింది. మొదట ప్రజాసోషలిస్టుపార్టీ కేరళ ముస్లింలీగును ఆదరించింది. ఆ లీగ్ మతంకంటె సమాజం ముఖ్యమని భావిస్తున్నదని, దానిని మతం బాపతు అనగా ఇస్లామిక రాజకీయసంస్థగా పరిగణించరాదని, కేరళ సామాజిక పరిస్థితులలో దానిని ముస్లిం సామాజిక రాజకీయ సంస్థగా పరిగణించవలెనని ఆపార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. తదుపరి మార్క్సిస్టులు, ఆ తర్వాత కమ్యూనిస్టులు, ఇప్పుడు కాంగ్రెస్ మహాసంస్థలోని ఒక భాగం ముస్లింలీగును ఆదరిస్తున్నవి.

ఎన్నికలలో లీగ్ ఏమని ప్రచారం చేసిందో, మాలాప్పురం మండలాన్ని ఎందుకు కోరిందో, తెలప్పుళావంటి గాంధేయుడు హైందవ మందిరాల రక్షణ ఉద్యమంలోకి ఎందుకు పోవలసివచ్చిందో మన మెరుగము.

లీగ్ చరిత్రను, నడవడిని, ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి మనకు పర్యవసానాన్ని తెలియజేయవలసిన కర్తవ్యం పార్టీ రాహిత్యం కోరేవారిపై వున్నది. మన గోరావెళ్ళి, ఇక్కంద వారియర్‌తో కలిసి, ఇంకా అక్కడి సర్వోదయ తదితర ప్రజాహిత శక్తులతో చర్చించి ముస్లింలీగ్ సెక్యులర్ స్వభావంపై మనకు జ్ఞానం తెలియజేస్తారా?

* * *

ఆ పని జరగకపోతే చరణ్‌సింగ్ జనసంఘాన్ని సెక్యులర్ చేసేసి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని దానికిచ్చివేస్తాడు. ఈతడి పొత్తు-బిత్తులు కాంగ్రెస్‌పార్టీల మీద పారినవిగాని, జనసంఘంవంటి సంస్థలపై పనిజేయవు.

—కొరవ 8 వ పేజీలో



ప్రజాపతి అల్పాహార విందు అనంతరం ముఖ్యమంత్రికి హార్దికంగా వీడ్కోలిస్తున్న శాసనమండలి సభ్యుడు గుమ్మడి రామచంద్రారెడ్డి.

లోకవృత్తం

# అరబ్ సీమలు- ఇజ్రాయిల్

ఇజ్రాయిల్ - అరబ్బీ యుద్ధానంతరం ఉభయ పక్షాలలోనూ అంతరంగిక పరిస్థితి ఎక్కువగా బిగిసింది. ఇజ్రాయిల్‌లో దిద్దైతే సంధి కుదుర్చుకుందాం- అనే అభిప్రాయం ప్రబలింది. అరబ్ సీమలలో ఉద్వేగం హెచ్చింది.

అందువలన, ఇటీవలి ఘర్షణల అనంతరం పోరాటవిరమణ సందర్భంలో కొన్ని పేచీలు ఇజ్రాయిల్ పెట్టినా, కడకు శాంతి ప్రయత్నానికి తోడ్పడేదే. తన రాజ్యపు స్థిరత్వాన్ని ఒక పెద్దరాజ్యం గ్యారంటీచేస్తే, ఆ తర్వాత జానెడువంటి రాతికి దిగినా బాధలేదనే అంతర్భావంతో ఇజ్రాయిల్ ఒక సమన్వయ చేవనత్తింది. విరమణ సమయంలో రష్యన్ విమానాలను ఈజిప్టు హద్దుమీరింది జరిపిందని ఆరోపించింది. దానిమీద తర్జన భర్జన జరిగి, ఈజిప్టు ఇక శాంతిచర్చలు మిరమించినట్లేనని ప్రకటించింది. ఇది పాలస్తీనా గెరిల్లాలకు సంతృప్తి కలిగించివుంటుంది. సిరియా, ఇరాక్ సీమలకు సంతృప్తిని కలిగించివుంటుంది.

ఐతే, ఇక చేయవలసిందేమిటి? గెరిల్లాలలో ధూర్తులైనవారు రంగప్రవేశంచేసి, విదేశీవిమానాలను ఆపింది, నానా గందరగోళం చేశారు. ఆయా విదేశాలవారు తామరెస్టుచేసిన పాలస్తీనా గెరిల్లాలను అందరినీ విడిచిపెట్టలేదు; విమానాల ప్రయాణీకులను, ఆయా విదేశాలవారిని, పురుషులను గెరిల్లాలు విడువలేదు. రెడ్‌క్రాస్ ద్వారా వీ పైనా పరిష్కారం అవుతుందో, కాదో? ఈ పాటికి ఏదైనా విమోచన మార్గం వెతికి వుంటారేమో?

ఆ ధూర్తులు అంతటితో ఆగక పాలస్తీనా కాందిశీకు లనేకులుండే జోర్డాన్ రాజ్యాన్ని తమ వశంచేసుకుంటే ఇజ్రాయిల్ సీమ నెదిరించడానికి చాల వీలుగావుంటుందని భావించారు. సిరియావారికి అండ. తక్షణమే జోర్డాన్ మిలిటరీ, గెరిల్లా ధూర్తుల దళాలు తలపడినవి.

> 'లోకసంచారి'

ఈ గెరిల్లాలకు పాలస్తీనా విమోచన సంస్థల ఆదరణలేదు. జోర్డాన్ ప్రభుత్వానికి మిగిలిన సంస్థలన్నీ అనుకూలం.

సిరియా 1967 జూన్ యుద్ధంలో గోలాన్ పర్వతాలను ఇజ్రాయిల్ దళాలకు విడిచిపెట్టి ద్రోహంచేసిందని జోర్డాన్ ఆరోపించింది. అటువంటి సిరియా నేడీ గెరిల్లా ధూర్తులకు ఎందుకు సాయంచేస్తున్నది?

ఈజిప్టు (నాజర్ సీమ) జోర్డాన్‌లో రాజీకై చేసిన ప్రయత్న ఫలితం, యిది వ్రాసేవరకు, తెలియదు.

కనీసం పదివేలమంది అరబ్బులు హతులై వుంటారీ ఘర్షణలో. 1967 జూన్

—కొరవ 8 వ పేజీలో


భారతదేశములోనూ మిగతా అన్ని దేశములలోనూ ఫొదుపు పాటించే వ్యవసాయదారులందరికీ ఫాలిడాల్ ముఖ్యమైన కీటక సంహారిణి

▲ ఫాలిడాల్ అన్ని రకముల చీడపురుగులను చంపుతుంది
▲ ఫాలిడాల్ వాడుకలో ఎక్కువ పొదుపు నిస్తుంది
▲ ఫాలిడాల్ బాగా నమ్మదగిన కీటక సంహారిణి
▲ ఫాలిడాల్ అంతర్జాతీయంగా ఖ్యాతిపొందిన కీటక సంహారిణి
▲ ఫాలిడాల్ ద్రవము స్ప్రేయర్లతో చల్లండి
▲ ఫాలిడాల్ పొడి నీరులేనిచోట్ల వాడండి

ప్రతీ ప్యాక్‌లో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి. నకిలీ మందులను జాగ్రత్తగా గమనించండి—మీరు అనుకొన్న ఫలితాలను అసలైన ఫాలిడాల్ మాత్రమే యిస్తుంది.

ఫాలిడాల్ మరియు ఇతర

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

మీ పంటల రక్షణకు ఎల్లప్పుడూ గ్యారంటీ.

4/662 (760)

